## పెండింగ్‌పనులను పూర్తి చేయాలని వినతి

కాచిగూడ, మార్చి 22 : డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ శనివారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తికిని మర్యాదపూర్వకంగా కలిసి కార్పొరేటర్ ఉమా యాదవ్ వినతి పత్రం అందజేశారు. పనులను పూర్తి చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. కన్నె రమేశ్‌యాదవ్, సుభాష్ పటేల్, భీమ్ రాజ్, రవియాదవ్, సంతోష్, పాల్గొన్నారు.

## నల్లకుంట డివిజన్ సమస్యలు పరిష్కరించండి



కమిషనర్ ఇలంబర్తికి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ అమృత

అంబర్‌పేట, మార్చి 22: నల్లకుంట డివిజన్‌లో నెలకొన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ వై.అమృత శనివారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తికి వినతిపత్రం సమర్పించారు. డివిజన్‌లోని చాలా బస్తీలు, కాలనీల్లో రోడ్ల నిర్మాణం జరగడం లేదని, అందుకు నిధులు కేటాయించాలని చెప్పారు. అలాగే వీధి దీపాలు వెలగడం లేదని, కుక్కలు, కోతుల బెడద ఎక్కువైందని తెలిపారు. చాలా కాలంగా నిధులు లేక పనులు జరగడం లేదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన దత్తాత్రేయ



దివంగత పేడూరి కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

అంబర్‌పేట, మార్చి 22: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడు పేడూరి కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం కుమ్మరివాడిలోని వారి ఇంటికి వచ్చి, అతని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి వారికి ధైర్యం చెప్పారు. కృష్ణగౌడ్ భార్య లావణ్య, కుమారుడు సాయినాథ్ గౌడ్, కుమార్తె నందిని, చెల్లెలు ఇందిరా, లలితానందరాజ్‌గౌడ్‌లను పరామర్శించారు. బీజేపీ నాయకులు చుక్కజగన్, దత్తు ముదిరాజ్, కోడూరి సురేశ్, చంద్రశేఖర్, రోహిత్ నందరాజ్‌గౌడ్, అఖిలేష్‌గౌడ్, రావుల రోహిత్ పాల్గొన్నారు.

# పవిత్ర మాసాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



గోల్నాక మజీదులో నిర్వహకులకు శానిటరీ కవర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, మార్చి 22: రంజాన్ పవిత్ర మాసాన్ని ముస్లింలు ప్రశాంతంగా జరుపుకొని అల్లా కృపకు పాత్రులు కావాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆకాంక్షించారు. శనివారం గోల్నాక డివిజన్ జిందాతిలస్మాత్ నగర్ లోని జమ్ ఈ మసీదులో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై నిర్వహకులకు శానిటరీ కవర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి మసీదుకు ఇఫ్తార్ విందులకోసం నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. అన్ని డివిజన్ల పరిధిలోని అన్ని ప్రార్థనా ప్రాంతాల్లో పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, విద్యుత్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.వేసవిని దృష్టిలో పెట్టుకుని మసీదు ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను సూచించామని తెలిపారు. మరో వారం రోజుల్లో పవిత్ర పండుగ రంజాన్ నేపథ్యంలో అంబర్‌పేట మున్సిపల్ మైదానంతో పాటు కాచిగూడ మైదానంలో సామూహిక ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు హేమలత, తిరుపతి, నాయక్, మజీదు ప్రతినిధులు మహ్మద్ జభీర్ సిద్ధిఖి, ఖలీలుల్లా, నయూమ్, మునీర్ అహ్మద్, హఫీజ్, సలీం, ఖాజా, అప్సర్ పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన కార్పొరేటర్ లావణ్య దంపతులు



గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య, బీఆర్‌ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బీఆర్‌ఎస్ అధినేత, తొలి సీఎం కేసీఆర్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దూసరి దంపతులను ఆశీర్వదించారు.

– గోల్నాక, మార్చి 22

## రోడ్డు వెడల్పునకు ఓవైసీ గ్రీన్ సిగ్నల్



ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో మాట్లాడుతున్న ఏసీపీ ధనలక్ష్మి

మెహిదీపట్నం, మార్చి 22 : ప్రజలకు రవాణాలో ట్రాఫిక్ జామ్ ఇబ్బందులు లేకుండా ఉండడానికి రోడ్డు వెడల్పు చేయాలన్న ఆలోచనను ప్రతిపాదించగా ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. శనివారం గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి, ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణగౌడ్ లు ఎంపీని కలిసి మెహిదీపట్నం సరోజినీ దేవి కంటి ఆసుపత్రి నుంచి మాసబ్ ట్యాంక్ వెళ్లే రోడ్డులో వివిలాస్ కలర్ ల్యాబ్ పక్కన ఉన్న దర్గా వద్ద జరిగే ట్రాఫిక్ జామ్ గురించి వివరించారు. అక్కడ రోడ్డు వెడల్పు కోసం దర్గా పుట్‌పాత్ తొలగించాల్సిన అవసరం ఉందని ఓవైసీకి చెప్పారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించి పుట్‌పాత్‌ను తొలగించండ అని చెప్పి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి తెలిపారు.

## రక్తదాన శిబిరానికి హాజరుకావాలని ఆహ్వానం

అబిడ్స్, మార్చి 22 : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే రక్తదాన శిబిరానికి హాజరు కావాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం ముజీబ్ హుస్సేనీ ఆహ్వానించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆయన చాంబర్లో ప్రత్యేకంగా కలిసి ఏప్రిల్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా టీఎన్జీవో సంఘం ఏర్పాటు చేస్తున్న రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించాలని ఆహ్వానించారు. అనంతరం ఉద్యోగుల సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించారు స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు టీఎన్జీవో కేంద్ర సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌ఎం ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ.. అసెంబ్లీలో పలువురు మం త్రులను కలిసి సమస్యలపై వినతి పత్రాలను సమర్పించినట్లు తెలిపారు.



శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ

## వారం రోజుల్లో స్విమ్మింగ్‌పూల్‌ను అందుబాటులోకి తెస్తాం



అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్‌పూల్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, మార్చి 22: మరో వారం రోజుల్లో అంబర్ పేట జీహెచ్‌ఎంసీ స్విమ్మింగ్ పూల్‌ను అందుబాటులోకి తెస్తామని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన అంబర్ పేట మున్సిపల్ మైదానంలోని జీహెచ్‌ఎంసీ స్విమ్మింగ్‌పూల్‌ను శనివారం ఆయన సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. విద్యార్థులకు వేసవి సెలవులు వచ్చే లోపు ఏమైన మరమ్మతులు ఉంటే చేయించి స్విమ్మింగ్‌పూల్ ను అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, స్విమ్మింగ్‌పూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవులకు ఘన నివాళి



అమరవీరులైన భగత్ సింగ్ , రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను యావత్ భారత దేశం స్మరించుకుంటుందని నిజాం కళాశాల కమిటీ ప్రతినిధులు అన్నారు. శనివారం నిజాం కళాశాల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రాజశేఖర్ హాజరై అమరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. మార్చి 23, 1931న బ్రిటీష్ వారు ప్రస్తుత పాకిస్థాన్ లోని లాహోర్ సెంట్రల్ జైలులో ఈ ముగ్గురిని ఉరితీశారని అన్నారు. వారి వర్ధతి సందర్భంగా ప్రతి సంవత్సరం మార్చి 23ని అమరుల దినోత్సవం (షహీద్‌దివస్) గా జరుపుకుంటామన్నారు.

– జియాగూడ, మార్చి 22

## బీజేపీ సమావేశం



మెహిదీపట్నం, మార్చి 22 : నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం డివిజన్ బీజేపీ సమావేశాన్ని శనివారం డివిజన్ అధ్యక్షుడు చింతల రాజేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మెహదీపట్నం డివిజన్ అంబ గార్డెన్స్ హాల్లో నూతనంగా ఏర్పాటు అయిన కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ గౌతమ్‌రావు. సాయి సందీప్ రాహుల్ చంద్ర, బుజేందర్, సుమంత్ బాబురావు, ధనరాజ్, వేణుగోపాల్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ కమిటీ సమావేశం



అబిడ్స్, మార్చి 22: భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కోటి హస్మత్ గంజ్ ప్రాంగణంలో కమిటీ సమావేశం జరగగా డాక్టర్ భగవంతరావు అధ్యక్షత వహించారు. ఏప్రిల్ 6వ తేదీన శ్రీరామనవమి ఉత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఊరేగింపును ఘనంగా నిర్వహించాలని కమిటీలో నిర్ణయించారు. కమిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాటి మాట్లాడుతూ.. సీతారాం బాగ్ ఆలయం నుంచి ప్రారంభమై ఊరేగింపు సుల్తాన్ బజార్ వద్ద ముగుస్తుందని ఈ ఊరేగింపుకు భారీ ఎత్తున హిందూ సోదర సోదరీమణులు పాల్గొనాలని కోరారు. కరోడి మాల్, మెట్టు వైకుంఠం, మహేందర్ వ్యాస్ పాల్గొన్నారు. – అబిడ్స్, మార్చి 22

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న దావల్ పటేల్

కాచిగూడ, మార్చి 22 : యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. ఏఐ డేటా ఫేస్ట్ ఆధ్వర్యంలో శనివారం కాచిగూడలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పారిశ్రామిక డేటా నైపుణ్య నిపుణుడు దావల్ పటేల్ పాల్గొని యువతకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐ డేటా సైన్స్ అనాలిటెక్స్‌లో పురోగతులను పరిశోధించడానికి యువతకు ఈ అవగాహన సదస్సు ఎంతగానో దో హదపడుతుందని వారన్నారు. ఏఐ డేటా ఫేస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు వారి జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యు వతీ, యువకులు ఇలాంటి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలి : డీసీపీ



ఉచిత కరాటే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య

కాచిగూడ, మార్చి 22: ఆత్మ రక్షణ కోసం యువత కరాటే నేర్చుకోవాలని ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి అన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కరాటే టీచర్ ట్రైనింగ్ కోర్స్ లకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం డీసీపీ కార్యాలయంలో డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ జె.నరసయ్య,కరాటే మాస్టర్ గోపాల్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఈ ఉచిత టీచర్ ట్రైనింగ్ శిక్షణ ఏడాది పాటు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తిగల యువతీ, యువకులు 94 94 11 24 24 లో సంప్రదించాలని కోరారు. సోమేశ్వరరావు, డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, బాలరాజు, సుభాష్, అమృతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టోలిచౌకిలో మెగా డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలు



మద్యం తాగి వాహనాల నడపరాదని గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం రాత్రి టోలిచౌకి ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో షేక్‌పేట్ నాలా వద్ద మెగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించారు. తనిఖీలలో ఏసీపీ తో పాటు సీఐ సుధాకర్ ఎస్సైలు ప్రేమ్‌రాజ్, రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది కేసులను నమోదు చేశారు.

– మెహిదీపట్నం, మార్చి 22

## గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛభారత్





పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గోల్కొండ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో కాయకల్పలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను సూపరింటెండెంట్ డాక్టర్ పీవీ శ్రీనివాసరావు, డాక్టర్లు, సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు.

– మెహిదీపట్నం, మార్చి 22

## ఎంపీ డీకే ఆరుణకు ఆహ్వానం



బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నేత బి.వెంకటరెడ్డి శనివారం మహబూబ్ నగర్ ఎంపీ డి.కె.అరుణను కలిసి తన కుమారుడి వివాహానికి రావాలని పెండ్లి పత్రికను అందజేశారు.

– అంబర్‌పేట, మార్చి 22

## తల్లీ పిల్లలు అదృశ్యం





కాచిగూడ, మార్చి 22: భర్తతో గొడవ పడి ముగ్గురు పిల్లతో తల్లి అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ జ్యోత్స్న, ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లాకు చెందిన నర్సింహులు భార్య లావణ్య(36) అనన్య(14)ఆర్యన్(8) అక్షర(8) ఉంటున్నారు. కొన్ని నెలలుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మనస్థాపంతో భర్తకు చెప్పకుండా భార్య లావణ్య ఈనెల 14వ తేదీన తిలక్ నగర్ లో ఉండే అమ్మ ఇంటికి వచ్చింది. శుక్రవారం రాత్రి మేము భర్త ఇంటికి పోము.. ఎక్కడికన్నా వెళ్లిపోతామని తల్లికి చెప్పి ఇంట్లోంచి ముగ్గురు పిల్లలతో లావణ్య అదృశ్యమైంది. అమ్మ భానుమతి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

## స్పెషల్ రైల్లో దొంగతనం

కాచిగూడ, మార్చి 22: మహబూబ్ నగర్ స్పెషల్ రైల్లో గుర్తుతెలియని వ్యక్తులు బంగారు ఆభరణాలు, నగదు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. చిక్కడపల్లికి చెందిన వెంకట మురళీకృష్ణ (70)మహబూబ్‌నగర్ స్పెషల్ రైల్లో కాచిగూడ కు వస్తుండగా డోర్నకల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు మురళీకృష్ణ బ్యాగులోంచి 30 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 46 వేల నగదు, ఖరీదైన ఫోన్ ను దొంగిలించారు. శనివారం ఆయన కాచిగూడ రైల్వే పోలీ స్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం డోర్నకల్ రైల్వే పోలీస్ స్టేషన్కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

## నృత్య కళల వికాసానికి రామకృష్ణ చేసిన సేవలు ఎనలేనివి



గురువులను, కళాకారులను సత్కరిస్తున్న నిర్వాహకులు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 22. ఆంధ్రనాట్యం, పేరిణి నత్య కళల వికాసానికి నటరాజ రామకృష్ణ చేసిన సేవలు ఎనలేనివని వక్తలు కొనియాడారు. స్వరనర్తన సంస్థ 10వ వార్షికోత్సవం సందర్భంగా నాంపల్లిలోగల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ప్రముఖ నృత్య గురువు, పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ 102వ జయంతిని పురస్కరించుకొని శనివారం సాయంత్రం నృత్య నీరాజనం శీర్షికన ప్రదర్శన చేసిన కళాకారులు నటరాజ రామకృష్ణకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ నృత్య గురువు కళాకృష్ణ శిష్య బృందం ఆంధ్రనాట్యం, పేరిణిలోని వివిధ అంశాలను ప్రదర్శించి కరతాళధ్వనులందుకున్నారు. ఐఎఫ్‌ఎస్ అధికారి దెందులూరి నళిని, గురువులు డాక్టర్ భాగవతుల సేతురాం, అంజిబాబులు పాల్గొని నటరాజ రామకృష్ణతో గల అనుబంధాన్ని శ్లాఘించారు. స్వర నర్తన సంస్థ వ్యవస్థాపకులు దెందులూరి పద్మామెహన్, కర్నాటి నవతలు ఈ సందర్భంగా ఆంధ్రనాట్యంలోని పలు అంశాలను సాంకేతికతతో కూడిన పెన్‌డ్రైవ్‌లను పంపిణీ చేశారు. అనంతరం గురువులను, వాద్య బృందాన్ని సత్కరించారు. హరికథ భాగవతారిణి పద్మశ్రీ ఉమామహేశ్వరి, స్వర నర్తన సభ్యులు సునీల, స్రవంతి, సంధ్య, పవన్, కల్పన, మహతి, సాయి, ధర్మ, శ్రీ నర్తన, నికిత, సంతోష్ పాల్గొన్నారు.

## గురువులు, కళాకారులకు సత్కారం



రూపాలంకరణ కార్యశాలలో పాల్గొన్న గురువులు, కళాకారులను సత్కరించిన నిర్వాహకులు

తెలుగుయూనివర్సిటీ, మార్చి 22. భారతీయ శాస్త్రీయ నృత్యాంశాలను ప్రదర్శించే ఔత్సాహిక కళాకారులకు కేశాలంకరణ, రూపాలంకరణ అతి ముఖ్యమైనవని రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉప సంచాలకురాలు జి. వసుంధర అన్నారు. నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూపసజ్జ శీర్షికతో రెండు రోజుల పాటు కొనసాగనున్న రూపాలంకరణ కార్యశాల(వర్క్‌షాపు) కోఠి సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయు. ఈ సదస్సులను ముఖ్య అతిథిగా హాజరైన వసుంధర జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించి ఆరున్నర దశాబ్దాలుగా సంగీతం, సాహిత్యం, నృత్యం తదితర విలక్షణమైన కార్యక్రమాలను చేపట్టి విజయవంతగా నిర్వహిస్తూ యువఔత్సాహిక కళాకారులను, సాహితీవేత్తలను ప్రోత్సహిస్తున్న నవ్యనాటక సమితి కృషిని ఆమె తన ప్రసంగంలో ప్రశంసించారు. ప్రముఖ నృత్య గురువులు నిష్టల సుధామాల, ముధుమతి కులకర్ణి కళాకారులకు అనే అంశాలపై వివవరించారు. నవ్యనాటక సమితి అధ్యక్షులు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్తలు శర్మ, కన్నారావు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు



కార్వాన్ నియోజకవర్గం టోలిచౌకి చౌరస్తాలో డీసీఎం ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్పొరేటర్ నసీరుద్దీన్. ఎంఐఎం నాయకులు మహమ్మద్ హరుణ్ ఫర్హాన్, అబ్దుల్ సలాం కాలేది తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 22



జింజర్, గార్లిక్, పొటాటో మర్చంట్స్ అసోసియేషన్ ఉస్మాన్ గంజ్ అధ్యక్షుడు ఎన్. నరేందర్‌గుప్తా, సెక్రెటరీ జి. సురేశ్ జార్జ్, కోశాధికారి డి. శశికాంత్, ఉపాధ్యక్షులు ఖలీముద్దీన్, డి. శివకుమార్ల నేతృత్వంలో శనివారం సాయంత్రం ఉస్మాన్ గంజ్ లో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో 500 మంది ముస్లింలు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

– అబిడ్స్, మార్చి 22

## చలివేంద్రం ప్రారంభం

కార్వాన్, మార్చి 22 : గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్ ముదిరాజ్ అన్నారు. ఎండలు ముదురుతుండటంతో రైతులు, హమాలీలు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన డైరెక్టర్ మునీర్‌తో కలిసి ప్రారంభించారు. వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో పాటు పడుతుందని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసేందుకు చాలా చర్యలు చేపట్టనున్నట్లు ఇందులో ముందుగా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా మంచినీటి అవసరాలు తీర్చడం జరిగిందని తెలిపారు. ఇతర అవసరాలపై దృష్టి సారించి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం కోసం కమిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు.



గుడిమల్కాపూర్‌లోని ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన





తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, అభినేత్రి ఆర్ట్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్య నృత్యప్రదర్శన శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, భరతనాట్య రంగస్థలి అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చైర్మన్ కోక విజయలక్ష్మి, కూచిపూడి నాట్యగురువులు డా.నిర్మళ విశ్వేశ్వరరావు, వినోద్ కుమార్ తదితరులు విచ్చేసి నృత్యప్రదర్శనను ప్రారంభించారు. మొదటగా కూచిపూడి, భరతనాట్య నర్తకీమణులు గణపతి స్తోత్రంతో ప్రారంభించి, క్లిష్టమైన కీర్తనలతో నృత్యప్రదర్శనను నిర్వహించి వీక్షకులను అలరించారు. నాట్యగురువు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, జి.రవి, నారాయణమూర్తి పాల్గొన్నారు.

– రవీంద్రభారతి, మార్చి 22

**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ శ్రీ గైరబోని నితిన్ యాదవ్, తండ్రి: గైరబోని కృష్ణ యాదవ్, నివాసం: ఇం.నెం. 5-5-338/65/బి/2, పటేల్ నగర్, గాంధీ భవన్, ఎగ్జిబిషన్ గేట్ నెం. 1, నాంపల్లి, హైదరాబాద్ (**కొనుగోలుదారు**), ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 1) శ్రీ కె.రాజ్ కుమార్ యాదవ్, తండ్రి: స్వర్గీయ కె.మల్లయ్య, 2) శ్రీమతి కుకట్ల వసంత, భర్త: కె.రాజ్‌కుమార్ యాదవ్, 3) కుకట్ల మణిలాల్ యాదవ్, తండ్రి: కె.రాజ్ కుమార్ యాదవ్, 4) కుకట్ల శ్రావణ్ యాదవ్, తండ్రి: కె.రాజ్ కుమార్ యాదవ్, అందరి నివాసం: ఇం.నెం. 3-1-756, కాచిగూడ, నింబోలిఅడ్డ, హర్రాజ్‌పెంట, హైదరాబాద్ మరియు 5) శ్రీమతి రజిని తలసాని, భర్త: తలసాని శివలాల్ యాదవ్ మరియు తండ్రి: కె.రాజ్ కుమార్ యాదవ్, నివాసం: ఫ్లాట్ నెం. 43, రాధిక కాలనీ, వెస్ట్ మారేడ్‌పల్లి, నెహ్రూ నగర్, సికింద్రాబాద్ (**విక్రయదారులు**) వారు నా క్లయింటుకు కాచిగూడ, నింబోలిఅడ్డ, హర్రాజ్‌పెంట, హైదరాబాద్ వద్ద గల 350 చ.మీటర్లకు సమానమైన 419 చ.గజాల విస్తీర్ణం, మున్సిపల్ నెం. 3-1-756 కలిగిన వారి ఇంటి ఆస్తిని విక్రయించుటకు ఒప్పందం కుదుర్చుకున్నారు. సదరు ఆస్తిని కొనుగోలు చేయుటకు నా క్లయింట్ అంగీకరించారు మరియు ఒప్పందం చేసుకున్న మొత్తం అమ్మకం ప్రతిఫలంలో నా క్లయింట్ నుండి బయానాగా పెద్ద మొత్తాన్ని పైన తెలిపిన వ్యక్తులు (విక్రయదారులు) స్వీకరించారు మరియు వారు నా క్లయింట్ పేరున 06-11-2024న అమ్మకం ఒప్పందంను అమలు చేశారు. అందువల్ల, పైన తెలిపిన ఇంటి ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఏదేని ప్రయోజనం లేదా అభ్యంతరం కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేదీ నుండి 7 రోజులోగా సంబంధిత డాక్యుమెంట్లతో సహా దిగువ సంతకందారును సంప్రదించండి.

**M.S. తిరుమల్ రావు, అడ్వకేట్**
#16-11-20/6/జి, ఫ్లాట్ నెం. జి2, నందిని రెసిడెన్సీ, సలీం నగర్, మలక్‌పేట్, హైదరాబాద్-36,
మొబైల్ నెం. 9966084834, 9849645961, 9392211939.